మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
ఆదివారం | 19 | మార్చి | 2023 | పేజీలు : 7

# వడగండ్ల బీభత్సం



గంభీరావుపేట, మార్చి 18 (మనం న్యూస్)ః గంభీరావుపేట మండలంలో శనివారం సాయంత్రం వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. మండల పరిధిలోని మల్లుపల్లి, మల్లారెడ్డిపేట తదితర గ్రామాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షానికి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. భారీగా కురిసిన వడగండ్లకు పొట్టకొచ్చిన వరిచేలు నేలకు ఒరిగాయి. భారీ వడగండ్లకు మామిడికాయలు నేలరాలాయి. మల్లారెడ్డిపేట గ్రామంలో భారీగా కురిసిన వడగండ్లు ప్రజలు భయాందోళన చెందారు. పంట చేలు పొట్టకచ్చిన దశలో వడగండ్ల కురవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వప రంగా అంచనా వేసి నష్టపరిహారం ఇప్పించాలని అధికారులను కోరుతున్నారు.

# నవీన్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

## మంత్రి కెటిఆర్



రాజన్న సిరిసిల్ల మార్చి18( మనంన్యూస్) : సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం ఆత్మహత్య చేసుకున్న నవీన్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా మని మంత్రి కెటిఆర్ అన్నారు.శనివారం నవీన్ తండ్రి నాగభూషణంతో పోన్‌లో పరామర్శించారు. నవీన్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు.

# జగిత్యాల ఖిల్లాను గొప్ప పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతాం

## ఖిల్లా పూర్వ వైభవం కోసం కృషి: కలెక్టర్ యాస్మిన్ బాషా



జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 (మనం న్యూస్)ః శతాబ్దాల క్రితం నిర్మించిన, చారిత్రక ప్రాశస్త్యం గల జగిత్యాల ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ యాస్మిన్ బాషా తెలిపారు. శనివారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్ తో కలిసి ఖిల్లా ప్రస్తుత పరిస్థితిని క్షేత్ర స్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం గల జగిత్యాల ఖిల్లా అర్కిటెక్చర్ స్ట్రక్చర్ దెబ్బతినకుండా పురావస్తు శాఖ నిపుణుల సహాయంతో చారిత్రక ప్రాశస్త్యం, వైభవం ఉట్టిపడేలా, పర్యాటకులను అమితంగా ఆకర్షించేలా ఖిల్లా ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. పురావస్తు శాఖ నిబంధనల ప్రకారం పర్యాటక పరంగా జగిత్యాల కోటను మరింత అభివృద్ధి చేసేందుకు పర్యాటక శాఖ, మున్సిపల్, ఇతర ప్రభుత్వ శాఖల సహకారం, సమన్వయంతో సమగ్ర ప్రాజెక్ట్ నివేదికను త్వరలో సిద్ధం చేసి అనుమతి కోసం ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి ఆమోదం రాగానే పేరెన్నికగన్న అర్కియాలజిస్ట్‌లు, ల్యాండ్ స్కేపింగ్ నిపుణుల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. వీలైనంత వేగంగా పనులు పూర్తి చేసి ఖిల్లా వైభవాన్ని ప్రజలందరికీ తెలిసేలా చేస్తామని చెప్పారు.

రాబోయే కాలంలో టూరిజం హబ్ గా ఖిల్లా ను మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆర్డీఓ మాధురి, డిఎఫ్ఓ వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ నరేష్ , డిఆర్డీవో లక్ష్మినారాయణ, అర్కియాలజి ఎడి సాగర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# టిపిఎస్సీ పేపర్ల లీకేజి బాధ్యత కెసిఆర్ ప్రభుత్వానిదే

**- కెటిఆర్‌వి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు**

**- టిపిఎస్సీ చైర్మన్‌ను తక్షణమే తొలగించాలి**

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 (మనం న్యూస్)ః టిపిఎస్సీ పేపర్ల లీకేజీ బాధ్యత పూర్తిగా కెసిఆర్ ప్రభుత్వానిదేనని, ఈ విషయంలో మంత్రి కెటిఆర్ తమ ప్రభుత్వానికి సంబంధం లేదన్నట్లుగా బాధ్యతారాహిత్య వ్యాఖ్యలకు పాల్పడుతుండం సరైంది కాదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టిపిఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ లక్షలాది మంది నిరుద్యోగులు విద్యార్థులు రేయింబవళ్లు కష్టపడి ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతుంటే కనీసం ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు కూడా కెసిఆర్, కెటిఆర్‌లు చొరవ చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా రాజ్యాంగబద్ధ సంస్థ సభ్యుల నియామకం చేపట్టి, ప్రభుత్వ అసమర్థత కప్పిపుచ్చు కునేందుకు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. టీపిఎస్సీ సభ్యుల్లో కనీసం 50 శాతం మంది ఐఏఎస్ అధికారులు ఉండాలనే నిబంధన ఉందని, సభ్యులు కనీసం ఆర్డీవో స్థాయి అర్హత ఉండాలని నిబంధనలు



పేర్కొంటున్నాయని అన్నారు. టీపిఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి మినహా మిగిలిన సభ్యుల్లో ఎవ్వరికీ నిబంధనలో పేర్కొన్న అర్హత లేదని అన్నారు. ఆంధ్రకు చెందిన ప్రవీణ్ టీపిఎస్సీలో ఎలా ఉద్యోగం చేస్తున్నారని ప్రశ్నించారు. లక్షలాది మంది నిరుపేద విద్యార్థులు, నిరుద్యోగులు అప్పులు చేసి కోచింగ్ తీసుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా పేపర్ లీక్ కావడంపై భర్తీ ప్రక్రియపై విశ్వాసం పోతుందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ నాయకుడిగా, రాష్ట్ర సిఎంగా కేసీఆర్ నిరుద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపాల్సి ఉండగా, లిక్కర్స్ స్కాం నుండి బిడ్డ కవితను కాపాడేందుకు ఆరాట పడుతున్నారని విమర్శించారు. కవిత లిక్కర్ స్కాం లో ఇరుక్కుంటే క్యాబినెట్ మొత్తం ఢిల్లీకి పయనమవడం ఏమిటని ప్రశ్నించారు. ఈడి కార్యాలయంలో విచారణకు వెళ్లేందుకు ఎమ్మెల్సీ కవితకు ఎందుకంత ఆందోళన అని ప్రశ్నించారు. సోనియాగాంధీ లాంటి మహా నేత ఈ డి కార్యాలయానికి వెళ్లి విచారణలో పాల్గొన్నారని, కవిత అంతకన్నా గొప్ప నాయకురాలా అని ధ్వజమెత్తారు. ఢిల్లీలో జరిగిన లిక్కర్ సమావేశంలో పాల్గొన్నారా లేదా కవిత స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఐటీ రంగంలో ప్రపంచ స్థాయిలో ముందుంది అంటూ తరచు మంత్రి కేటీఆర్ చెప్తున్నారని, అభివృద్ధిలో దేవుడెరుగు హ్యాక్ చేయడంలో మాత్రం ముందు వరుసలో ఉందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడకుండా పేపర్ లీకేజీ పై నిష్పక్షపాతంగా విచారణ చేపట్టేందుకు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, కౌన్సిలర్ నక్క జీవన్, జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, రమేష్ రావు, కాంగ్రెస్ జగిత్యాల మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, పుప్పాల అశోక్, చల్లా రాధా కిషన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్ బాబు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు, జిల్లా మత్స్యశాఖ విభాగ అధ్యక్షుడు తోపారపు రజనీకాంత్, రాజేష్, రాజయ్య పాల్గొన్నారు.

# దళిత కాలనీకి మురుగునీరే శరణ్యమా..?

## ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోరా..?

మెట్ పల్లి, మార్చి 18 (మనం న్యూస్): జగిత్యాల జిల్లా మెట్ పల్లి దళిత కాలనీ వాసులకు తాగునీటినందించే మిషన్ భగీరథ పైపులైన్ల ద్వారా మురుగునీరు సరఫరా అవుతోంది. ఈ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. పట్టణంలోని దళిత కాలనీ కోనేరు వద్ద సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందర వెళ్లే మిషన్ భగీరథ పైపులు లీకేజీ వల్ల గత నెల రోజులుగా తాగునీరు వృధాగా పోతూ వస్తోంది. ఈ సమస్య గురించి అనేక మంది ప్రజలు నేరుగా అధికారులను కలిసి విన్నవించారు. చివరకు సెల్ ఫోన్‌లతో ఫొటోలను చిత్రీకరించి, సంబంధిత మున్సిపల్ అధికారులకు వాట్సాప్ ద్వారా సందేశాలను పంపించారు. దీనికి ఎట్టకేలకు స్పందించిన సదరు అధికారులు పైపు లైన్ లీకేజిని సవరించి, తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా మరమ్మత్తులు చేసిన స్థలంలోనే తిరిగి మిషన్ భగీరథ పైప్ లైన్ గత 15 రోజుల నుంచి లీకేజ్ అవుతూ, నల్లాల ద్వారా మురుగునీరు సరఫరా అవుతోంది. ఈ విషయమై మున్సిపల్ అధికారుకు సమాచారం అందించినా ఎవరూ స్పందించడం లేదని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. మార్చి నెల కావడంతో ఇంటి పన్నుల గురించి తమ వద్దకు వస్తున్న సిబ్బంది దృష్టికి తమ సమస్యను తీసుకువెళితే, అది తమ పని కాదని, సంబంధిత అధికారులకు



తెలియపరచాలని పేర్కొంటున్నట్లు తెలిపారు. తమ సమస్య పరిష్కారం చెప్పుకునేందుకు అందుబాటులో లేని సంబంధిత అధికారులకు వాట్సాప్‌ల ద్వారా సమాచారం అందించినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదని పేర్కొంటున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులైన దృష్టి సారించి, తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# వీనస్ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రసమయి



శంకరపట్నం, మార్చి 18 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కేంద్రంలోని కేశవపట్నంలో నూతనంగా ఏర్పాటుచేసిన వీనస్ హాస్పిటల్ ను మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీనస్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, హుజురాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగి ఆత్మహత్యపై ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలి

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్




సిరిసిల్ల టౌన్, మార్చి 18 (మనం న్యూస్): నిరుద్యోగి నవీన్ ఆత్మహత్య మంత్రి కెటిఆర్ చేసిన హత్యగా భావిస్తూ ప్రభుత్వంపై పోలీసులు కేసు నమోదు చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవీన్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాగానే ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఇస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీ మర్చిపోయారన్నారు. ప్రగతి భవన్ నుంచే ప్రశ్నాపత్రాలు లీకేజీ అయ్యాయని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి వల్ల గ్రామపంచాయితీలకు నిధులు కేటాయించక, చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, సర్పంచ్‌లు, యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ కెసిఆర్, ఆయన మంత్రి వర్గం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని నాలుగు ఉద్యోగాలు మాత్రం కెసిఆర్ కుటుంబానికి వచ్చాయన్నారు.ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్న సేవలు మరువలేనివి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి



చిగురుమామిడి, మార్చి 18,(మనం న్యూస్) : మండలంలోని ఇందుర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న 4వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిది ఐరెడ్డి సత్యనారాయణరెడ్డిలు బొమ్మ వెంకన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా బొమ్మ వెంకన్న ప్రజలకు నిస్వార్థ సేవలందించారన్నారు. ఆయన చేసిన సేవలు ఎన్నటికి చిరస్మరణీయంగా నిలిచిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఇందుర్తి గ్రామ అధ్యక్షులు చింతపూల నరేందర్, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, మాజీ గ్రామ శాఖాధ్యక్షులు బొడిగ పరశురాములు, మాజీ ఎంపిటీసీ బుర్ర శివలీల, చింతపూల ఆంజనేయులు, అందే పరుశరాములు, బాబు మియా, మైనార్టీ సేల్ అధ్యక్షుడు షాబుద్దీన్, సీనియర్ నాయకులు నరేందర్ సింగ్, బోయిని వేణు, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, బుర్ర లక్ష్మణ్, రాజేందర్, రాజయ్య తదితరులు ఉన్నారు.



# నూతన వదువరూలను అశీర్వదించిన ఎంపీటీసీ సభ్యులు



చిగురుమామిడి, మార్చి 18,(మనం న్యూస్) : మండలంలోని సుందరగిరి గ్రామంలో ఫర్ మీ న్యూస్ చానల్ ప్రతినిధి బొల్లి శ్రీనివసా తమ్ముడు బొల్లి రమేష్-ప్రవళికల రిసెప్షన్ కార్యక్రమానికి సుందరగిరి ఎంపీటీసీ సభ్యులు మేడబోయిన తిరుపతి హజరై నూతన వధువరూలను అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రావు, పత్తెం రమేష్, చిట్టెంపల్లి శ్రీనివసా, మారుపాక రమేష్, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్‌కుమార్, న్యాయవాది గందె రమేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గందె సంపత్, మేడబోయిన ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటేశం, బొల్లి సంపత్, ముదిరాజ్ సంఘం క్యాషియర్ గరిగే సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలి

### అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్



కొత్తపల్లి, మార్చి 18 (మనం న్యూస్): విద్యార్థులు సేవాభావాన్ని అలవర్చుకోవాలని కరీంనగర్ అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్షెడ్ గ్రామంలో ఎస్.ఆర్.అర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నిర్వహించిన ప్రత్యేక జాతీయ స్థాయి శిబిరానికి ఆయనముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించడం వల్ల వ్యక్తిగత వికాసానికి దోహద పడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సారార్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ, దుర్శేడ్ గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఎంపిటిసి సభ్యులు రాజ్యలక్ష్మి, నల్లగుంటపల్లి సర్పంచ్ వడ్లూరి సంతోషకిరణ్, అధికారులు డి.డి నాయుడు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్న ఆశయాలను నెరవేరుద్దాం

### మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్

కొత్తపల్లి, మార్చి 18 (మనం న్యూస్)ః తెలంగాణ మున్నూరు కాపుల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేసిన బొమ్మ వెంకన్న ఆశయాలు నెరవేర్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ అన్నారు. శనివారం బొమ్మ వెంకన్న 4వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ శివారులోని బొమ్మకల్ లోని మున్నూరు కాపు సంక్షేమ హాస్టల్లో స్వర్గీయ బొమ్మ వెంకన్న విగ్రహా నికి గంగుల సుధాకర్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, బొమ్మ రాధాకిషన్, నలువాల రవీందర్, బండారి వేణు, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కొందపల్కల సతీష్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపు సంక్షేమం కోసం ఎనలేని కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాపుల సంక్షేమం కోసం ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన హయాంలోనే సంక్షేమ హాస్టల్ వసతి రూపకల్పన చేసుకోవడం జరిగిందని, బొమ్మ వెంకన్న స్ఫూర్తితోనే మున్నూరు కాపులు ముందుకెళ్లాలని సూచించారు. పార్టీలకతీతంగా మున్నూరు కాపు సంఘాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు వసతి గృహాన్ని విస్త రింప చేయాలన్నారు. మున్నూరు కాపు కళ్యాణ మండపం కోసం మంత్రి గంగుల కమలాకర్ కోటి రూపాయలు కేటాయించారని తెలిపారు. మున్నూరు కాపుల అభివృద్ధికి మంత్రి గంగుల కమలాకర్ విశేష కృషి చేశారని తెలిపారు. బొమ్మ వెంకన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. మున్నూరు కాపుల ఐకాన్ బొమ్మ వెంకన్న అని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో గంగుల సుధాకర్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, బండారి వేణు, కొండపల్కల సతీష్ కుమార్, బొల్లం లింగమూర్తి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, కళ్యాడపు ఆగయ్య, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దూలం జగన్మోహన్, మున్నూరు కాపు సంఘం నాయకులు సుగుణాకర్, సాన రాజయ్య, కిషన్, అక్కినేని శ్రీనివాస్, ముప్పిడి బాలకిషన్, ముప్పిడి సునీల్, సత్తినేని శ్రీనివాస్, బొమ్మ రాత్రి రామచంద్రం, కనకయ్య, అడ్వకేట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు తాగునీటి ప్యూరీఫయర్ అందించిన ప్రధానోపాధ్యాయురాలు



ఇల్లందకుంట, మార్చి 18 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం బూజునూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థుల కోసం వాటర్ ప్యూరీఫయర్‌ను అందించగా, ఎంపిపి సరిగొమ్ముల పావని 30 గ్లాసులను పంపిణీ చేశారు. శనివారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఎంఇవో విడపు శ్రీనివాస్ హాజరైనారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తను సంపాదించిన సంపాదనలో కొంత సమాజసేవ కొరకు ఉపయోగించాలని అలా అయితేనే తను సంపాదించిన సంపాదనకు సార్ధకత ఉంటుందన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పెద్దలు చేసే కార్యక్రమాలను పిల్లలు అలవర్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో...

## సిపిఆర్ పై అవగాహన సదస్సు




తిమ్మాపూర్, మార్చి 18 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కళాశాల ఎన్ఎస్ఎస్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ కార్డియోపల్మోనరీ రిససిటేషన్ టెస్ట్ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ బ్రాంచ్ చైర్మన్ కేశవరెడ్డి, సెక్రటరీ రాధా కృష్ణా రెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ సాయిచరణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్రప్రసాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు, ఊపిరితిత్తులు శ్వాస తీసుకునే స్థితిలో ఉన్ననప్పుడు వెంటనే ఆ చర్యల పునరుద్ధరణకు చేయు అత్యవసర ప్రక్రియ సిపిఆర్ అని తెలిపారు. హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర ప్రాణాలను రక్షించే విధానమన్నారు. సిపిఆర్ విధానం వల్ల గుండెపోటు బారిన పడిన వ్యక్తులను ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడవచ్చని విద్యార్థులకు డెమోన్‌సెషన్ ను ప్రాక్టికల్ గా చేసి చూపించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్డియాక్ అరెస్టు జరిగినప్పుడు కంగారు పడకుండా ఇతరుల ప్రాణాలను రక్షించేందుకు సిపిఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండడం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా యూత్ రెడ్ క్రాస్ సొసైటీ, జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో 3వ సంవత్సరం చదువుతున్న యశ్వంత్ రెడ్డి ఇటీవలే గవర్నర్ ద్వారా అవార్డు, మెడల్స్ అందుకోగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాస రావు ఆ మెడల్స్ ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ బ్రాంచ్ వారిని, జ్యోతి ష్మతి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విశ్వ ప్రకాష్ బాబు లను కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్స్ డాక్టర్ ప్రణీత, భాగ్య, సతీష్ చంద్ర, కియా హాస్పిటల్ ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఇంటర్ ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షకు (5509) మంది హాజరు

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, మార్చి 18 (మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ పరీక్ష నాల్గవ రోజు ప్రశాంతంగా జరిగిందని, శనివారం ఇంటర్ రెండవ సంవత్సరం ఇంగ్లీష్ పేపర్–2 పరీక్ష జరుగగా 5509మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, (161)మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జనరల్, వొకేషనల్ కలిపి 5670మంది ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు 4603మందికి గాను 4490మంది హాజరు కాగా (113)మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ 1067మందికిగాను 1019మంది హాజరు కాగా,(48)మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో శనివారం 97.20శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని,ప్రశాంతగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆప్రకటనలో పేర్కొన్నారు.

## స్పీడ్ పోస్టు ద్వారా

## ఇంటికే భద్రాద్రి తలంబ్రాలు

### ఈ నెల 28వ తేదీ వరకు బుక్ చేసుకునే అవకాశం

### కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వేంకటేశ్వర్లు



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 18 (మనం న్యూస్)ః శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ తలం బ్రాలు ఇంటి వద్దకే స్పీడ్ పోస్టు ద్వారా అందించడానికి ప్రాంతీయ తపాలా శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వై.వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం సీతారాముల కళ్యాణానికి సంబంధించిన అంత్రాలయ అర్చన కళ్యాణ తలంబ్రాలు 450, ముత్యాల తలంబ్రాలకు 150 రూపాయలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. భద్రాద్రి వెళ్లే వీలుకాని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కరీంనగర్ డివిజన్ వ్యాప్తంగా అన్ని పోస్టాఫీసుల్లో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని, ఈ నెల 28 వరకు బుక్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.

### సీఐడి డీజీపీ చొరవతో ఇటుక బట్టీల కార్మికులకు విముక్తి



పెద్దపల్లి, మార్చి 18(మనం ప్రతినిధి): సీఐడీ డీజీపీ మహేష్ భగవత్ తీసుకున్న నిర్ణయంతో ఇటుక బట్టీల కార్మికులకు విముక్తి లభించింది. ట్విట్టర్‌లో చేసిన పోస్టుకు స్పందించిన సీఐడీ డీజీపీ ఆదేశాల మేరకు కరీంనగర్ సీఐడీ డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలంలోని గౌరెడ్డిపేటలోని ఇటుక బట్టీలలో నిర్భంధంలో ఉన్న ఒడిశా కార్మికులను వారి స్వస్థలాలకు తరలించారు. ఒడిశా రాష్ట్రంలోని పదంపూర్ బొలాంపూర్ జిల్లాకు చెందిన గోవర్ధన్‌నాగ్, అతని భార్య అహల్య నాగ్, వారి పిల్లలు నలుగురితో పాటు సురేంద్ర మాలిక్, అతని భార్య ఉమావతి మాలిక్ గరాలను పెద్దపల్లి పోలీసుల సహకారంతో ఇటుక బట్టీల నుండి విముక్తి కల్పించారు.

## ప్రతిపక్షాలు శవ రాజకీయాలు మానుకోవాలి

### బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మనోజ్



రాజన్న సిరిసిల్ల, మార్చి 18 (మనం న్యూస్): ప్రతిపక్షాలు శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సుంకపాక మనోజ్ అన్నారు. సిరిసిల్లలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవీన్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, ఆయన మరణించిన తర్వాత మంత్రి కేటీఆర్ స్పందించి కుటుంబంలోని ఓ వ్యక్తికి ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా అనేక ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తుందన్నారు. నవీన్ కుటుంబానికి మంత్రి అండగా ఉంటారని మనోజ్ పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మర్చిపోయారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కత్తెర వరుణ్ కుమార్, షఫీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాయత్రి విద్యానికేతన్‌లో ఎడ్యుఫెస్ట్




పెద్దపల్లి, మార్చి 18 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి పంక్షన్ హాల్‌లో శనివారం గాయత్రి విద్యానికేతన్‌లో ఎడ్యు ఫెస్ట్‌ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్‌బిఐ,ఏడిబి మేనేజర్ గోపాలక్రిష్ణమూర్తి, గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీశ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్‌జ్యోతి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు ఇంగ్లీషులో చేసిన ప్రదర్శించిన పలు సంబాషనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వివిధ రకాల పళ్లు, కూరగాయాలు లాంటి వేషాధారణలో వాటిని చక్కగా వివరించడం ఆహుతులని ఆకట్టుకుంది. విద్యార్థులు పలు ఉపన్యాసాలు, ఇంగ్లీష బాష యొక్క ప్రాముఖ్యతను వివరించే ఉపన్యాసం, సాహస నారి అరుణిమ గురించిన ఉపన్యాసం అందరినీ ఆలోచింపజేశాయి. మన భారత దేశం నుండి తొలిసారి అస్కార్ అవార్డు పొందిన నాటు నాటు పాటకి అనుగుణంగా లయవర్ధిని, మహాలక్ష్మిలు చేసిన నృత్యం అందరినీ ఉర్రూతలూగించింది. భారత సైనికుల త్యాగాలను, వారి పోరాట పటిమను, దేశభక్తిని పెంపొందించే పాటలపై విద్యార్థులు చేసిన నృత్యం అందరినీ ఉత్తేజితులను చేసింది. నేటి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాల నుండి నేటి తరం మహిళలు ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలి అనే అంశంపై చేసిన వివిధ కరాటే విన్యాసాలు, ఒక విద్యార్థిని చేసిన కరాటే విన్యాసాలు, విద్యార్థిని తన ఒంటిపై ఒక రాయిని పగులగొట్టుకోవడం అందరూ ఉత్సుకతతో వీక్షించారు. గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి






శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం విద్యాబోధనే కాకుండా పిల్లలు అన్ని రంగాల లో ఎలా విజయం సాధించాలి, అందుకు అవసరమైన నైపుణ్యాలు అభివృద్ధి చేయడంలో భాగంగా ఆంగ్లభాషపై పట్టు సాధించేలా ఈఈ ఎల్‌ఎల్ కార్యక్రమ నిర్వహణ, పాఠశాలలో కరాటే శిక్షణ కూడా ఇప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఎస్‌బిఐ మేనేజర్ గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇంగ్లీష్ బాషపై విద్యార్థులు పట్టు సాధించేలా ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహిస్తున్న యాజయాన్యాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రజియుద్దీన్, లింగేశ్వర్, నవీన్, సదానందం, నందిని, చందన, శిరీష, నాసియ, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద పాఠశాలలో వీడుకోలు..వేడుకలు



సుల్తానాబాద్, మార్చి 18(మనం న్యూస్): సుల్తానాబాద్ పట్టణంలోని వివేకానంద పాఠశాలలో శనివారం వీడుకోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు బాలకృష్ణ ఉమారాణి డైరెక్టర్ భూసారపు రవీందర్ సుజాత, ప్రిన్సిపాల్ మధుసూధన్‌రెడ్డిలు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్న స్థానాలు సాధించినా పుట్టిన ఊరును, చదువు నేర్పిన గురువును, చదువుకున్న పాఠశాలను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. ప్రతి విద్యార్థీ బాగా చదువుకొని అగ్రస్థాయికి వెళ్లి పాఠశాలకు మరింత పేరు తేవాలన్నారు. కృషి, పట్టుదల మీ ఆయుధాలైతే జీవితంలో మీరు అనుకున్న లక్షా ్యన్ని చేరుకోవచ్చని వారు అభిప్రాయపడ్డారు. విద్యార్థులుగా మొదలైన మీజీవితం అభివృద్ధిలో ముందుకు వెళుతూ తిరిగి ఇదే పాఠశాలలో అధికారులుగా వస్తే ఆరోజు నిజమైన సంతోషం కలుగుతుందని వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, సినిమా పాటలకు వేసిన డ్యాన్సులు ఎంతోగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చందు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# బీజేపీ జెండా ఆవిష్కరణ

సుల్తానాబాద్, మార్చి 18(మనం న్యూస్): సుల్తానాబాద్ మండలం లోని తొగర్రాయి గ్రామంలో శనివారం బీజేపీ జెండాను బూత్ అధ్యక్షుడు పిట్టల రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు. గ్రామానికి తొలిసారిగా వచ్చిన ఆయనను గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి మాట్లాడుతూ తొగర్రాయి, కనుకుల గ్రామాలు బీజేపీకి కంచుకోట లాంటి గ్రామాలని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో దొంగలు రాజ్యమేలుతున్నారని, ఈప్రాంత ప్రజల హక్కు అయిన ఇసుకను దోచుకుపోతూ ప్రజల మానప్రాణాలు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో పాత కొత్త సీనియర్ జూనియర్ తేడా లేకుండా పనిచేస్తానని, నేను మీవెంటే ఉండి సామాన్యకార్యకర్తగా పనిచేస్తూ పార్టీకి పూర్వవైభవం తీసుకోస్తానన్నారు. మనం తెలంగాణ తెచ్చుకుంది నీళ్లు నిధులు నియామకాల కోసం అయితే లీకేజీల ప్రభుత్వం, ప్యాకేజీల ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ దందా, తెలంగాణ దొంగల పాలు అయ్యిందని దుయ్యబట్టారు. మన రాష్ట్రం మళ్లీ బాగుపడాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని, భారత ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో, దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసేవిధంగా మనమందరం కలిసి కట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వునుకొండ శ్రీధర్, బొట్టు శేఖర్ మాస్టర్, ఎగురం



రామస్వామి, కర్క భాస్కర్‌రెడ్డి, నర్సింగోజు రమేష్, నెదురు చెందు, నారగోని రజిత, మోహన్, మ్యాడగోని రజిత, మల్యాల వసంత, ఊట్కూరి పద్మ, క్యాడసి పోచమ్మ, కొమ్మిడి కుమార్‌రెడ్డి, రాంరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సర్వమానవాళి శ్రేయస్సు కోరేది హిందూ ధర్మమే

## శ్రీరామనవమి శోభాయాత్రను విజయవంతం చేయాలి

### హిందూవాహిని ప్రాంత సభ్యులు రాజు

పెద్దపల్లి, మార్చి 18 (మనం ప్రతినిధి): హిందుత్వ మహాత్యాన్ని తెలుసుకుంటున్న అనేక దేశాల ప్రజలు పెద్ద ఎత్తున హిందూ ధర్మాన్ని స్వీకరిస్తున్నారని హిందూవాహిని ప్రాంత సభ్యులు పైతరీ రాజు తెలిపారు. ఈనెల 30న హిందూవాహిని ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్లను శనివారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వ మానవాళీ శ్రేయస్సు కోరేది హిందూ ధర్మమేనని అన్నారు. ఈసంవత్సరం చేపట్టబోయే శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని రాజు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉయ్యాంకర్ సాయి, మంథని కృష్ణ, అశోక్, శ్యాంసుందర్,



వెంకటసాయి, రీక్షిత్, పవన్, గౌతం, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్



## బండి అరెస్టుపై మండిపడ్డ యువమోర్చ
## సిట్టింగ్ జడ్జిచే విచారణ చేపట్టాలని డిమాండ్

పెద్దపల్లి, మార్చి18 (మనం ప్రతినిధి): ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మన నీళ్లు, మన ఉద్యోగాలు, మన నియామకాలు, ఇంటికో ఉద్యోగం అని కళ్లబొల్లి మాటలు చెప్పి తెలంగాణ యువతను ఘోరంగా మోసం చేశారని భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షుడు బద్రి దేవేందర్ పటేల్ మండిపడ్డారు. శనివారం జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం వద్ద రాజీవ్ రహదారిపై రాస్తారోకో చేసి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూపు పరీక్ష పత్రాలు లీక్ అవడం ప్రభుత్వ నిర్లక్ష్య దోరణికి నిదర్శనమన్నారు. నిరుద్యోగుల జీవితాలతో కల్వకుంట్ల కుటుంబం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకేజీకి కారణమైన మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసంఘటనలో ఆరోపణలు ఎదుర్కోంటున్నా అధికారులను ప్రాసిక్యూట్ చేసి, టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాలన్నారు. పరీక్ష రాసిన అభ్యర్థులకు రూ.లక్ష చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. బాధ్యులను పక్కన పెట్టి ప్రతిపక్షనేతలను అరెస్టు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రసాదులను తక్షణమే విడుదల చేయాలని అల్టిమేటం ఇచ్చారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కేసీఆర్ ఫ్లెక్సీని కార్యకర్తలు చించివేసి నిరసన వ్యక్తం చేశారు.

ఈకార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షులు పర్శ సమ్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్, పల్లె సదానందం, జంగ చక్రాధర్‌రెడ్డి, ఎండీ ఫహీం, యవమోర్చ ప్రధాన కార్యదర్శి శివంగారి సతీష్, నరేష్, కాసనగొట్టు విజయ్, పెండ్యాల కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి డిగ్రీ,ఫీజీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం

పెద్దపల్లి, మార్చి 18(మనం ప్రతినిధి): మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ మరియు ఫీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు 5వ రోజు ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్య క్రమంలో భాగంగా రాఘవాపూర్ గ్రామంలో అధికారిక విద్య లేదా సాధారణ ఉపాధిలో లేని యువతపై సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈసర్వేలో 15 నుండి 29ఏళ్ల వయసు గల వారి యొక్క ఆదాయ, కుటుంబ, విద్య మరియు ఇతర లోన్ వివరాలను అడిగి సమాచారాన్ని సేకరించారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఎ.సమద్, ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## కన్నులపండుగగా శ్రీవేంకటేశ్వరస్వామివారి కల్యాణం



వీణవంక-మార్చి 18(మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రవణం నక్షత్రం ను పురస్కరించుకొని ఉదయం భక్తులు అంగప్రదక్షణలు చేశారు. శ్రీరామోజు సత్యనారాయణ ,పాకాల లక్ష్మారెడ్డి, కాసర్ల తిరుపతి లు కళ్యాణ దాతలుగా వ్యవహరించగా ఆలయ అర్చకులు సంతోష్ చార్యులు, నరసింహచార్యులు వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. అలాగే బీరెల్లి నితీష్‌రెడ్డి దూపదీప, నైవేద్యం, ఆలయ నిర్వహణ కొరకు 5016 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గాదె రమణారెడ్డి, కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోలేని కేసీఆర్ ప్రభుత్వం
### రాష్ట్రంలో ఫసల్‌భీమాను ఎందుకు అమలు చేయడంలేదు.?
### బిజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



వీణవంక-మార్చి18(మనంన్యూస్): ప్రకృతి వైపరీత్యాల వల్ల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని కెసీఆర్ ప్రభుత్వం ఏనాడు ఆదుకున్నదిలేదని, మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్‌భీమా పథకాన్ని రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడంలేదని బిజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కష్ణారెడ్డి ప్రశ్నించారు. శనివారం మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల కురిసిన వడగళ్ల వానకు నేలకొరిగిన మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వానికి పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలనే కనీస జ్ఞానం లేకుండా పోయిందని అన్నారు. గత 9 సంవత్సరాలుగా పలుమార్లు అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఏనాడు ఒకరూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి నష్టపోయిన రైతులకు ఎకరానికి 80వేల రూపాయలు పరిహారం అందించాలని ,ఫసల్‌భీమాయోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, హుజురాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్‌రెడ్డి, నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మడుగూరి సమ్మిరెడ్డి,సురేందర్‌రెడ్డి, చేపూరి రాజు,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, బొంగోని సదానందంగౌడ్, మారం తిరుపతిరెడ్డి, అల్లపురెడ్డి దేవేందర్‌రెడ్డి, సంది సురేందర్‌రెడ్డి, పోతరవేణ రాజు, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 ( మనం న్యూస్): ఇటీవల మృతిచెందిన ఆధ్యాత్మికురాలు వేముల లలితమ్మ కుటుంబాన్ని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ధర్మపురి మండలం తీగల ధర్మారం గ్రామానికి చెందిన గీతాశ్రమ నిర్వాహకులు వేముల రాజిరెడ్డి భార్య లలితమ్మ 10 రోజుల క్రితం ఆకస్మాత్తుగా మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి ఇంటికీ వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. మృతురాలి కుమారులు బాపురెడ్డి, రాంరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి లను జీవన్ రెడ్డి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజిరెడ్డి, బీర్పూర్ ఎంపిపి మసర్థి రమేష్, నర్సయ్య, జంగిలి ప్రభాకర్, కమలాకర్‌రావు, సింహారాజు ప్రసాద్, వెంకట్ రెడ్డి, కేశవరెడ్డి, వెంకట నర్సింహారెడ్డి తదితరులున్నారు.

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు పూర్తి స్థాయి అధికారిని కేటాయించాలి



సిరిసిల్ల టౌన్, మార్చి 18 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖకు పూర్తి స్థాయి అధికారిని కేటాయించాలని కోరుతూ కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు ఆధ్వర్యంలో జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో న్యూట్రిషియన్ కిట్స్ పంపిణీ



వీణవంక-మార్చి18(మనం న్యూస్): మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆయూష్‌విభాగం ఆర్‌డిడి డా॥రవి నాయక్ ఆదేశానుసారం పిల్లల మానసికఎదుగుదల, జ్ఞాపకశక్తిని పెంపొందుకు మండలంలోని పోతిరెడ్డిపల్లి ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శనివారం పదవరగతి విద్యార్థినీలకు న్యూట్రిషియన్ కిట్ లు పంపిణీ చేశారు. అంతకుముందు పేరెంట్స్ ,టీచర్స్ సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రులకు విద్యార్థుల యొక్క ప్రగతిని గూర్చి వివరించడం జరిగింది. అదేవిధంగా బాలసభ కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్, పద్యాలు, సామెతల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రవికుమార్ , రవీందర్‌రావు, పాఠశాల ప్రత్యేక అధికారిని ఎలిగేటి లావణ్య, ఏఎన్ఎం తిరుపతిదేవి, ఫార్మాసిస్ట్ కవిత,సువర్ణ, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## వృద్ధుల సంరక్షణ కేంద్రానికి నిరాశ్రయురాలి తరలింపు



రాజన్న సిరిసిల్ల, మార్చి 18 (మనం న్యూస్): వీధుల్లో నిరాశ్రయురాలిగా జీవిస్తున్న మహిళలను జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజ్యాం గుర్తించి వృద్ధుల సంరక్షణ కేంద్రానికి శనివారం తరలించారు. ఉదయం విధి నిర్వహణకు వస్తున్న సందర్భంలో బాలల పరిరక్షణ విభాగంలో పనిచేస్తున్న న్యాయ సేవల అధికారికి ఒక నిరాశ్రయులైన మహిళ కనిపించగా ఆమె వెంటనే జిల్లా సంక్షేమ అధికారికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన లక్ష్మిరాజ్యం సఖి కేంద్రం నిర్వాహకురాలు బోనాల రోజాకు సమాచారం ఇచ్చి, వెంటనే సదరు మహిళలను సంరక్షణ కేంద్రానికి తరలించడానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించారు. వెంటనే అక్కడికి చేరుకొని బాల రక్షాభవన్ వాహనంలో సదరు మహిళను ఎల్లారెడ్డిపేటలోని వృద్ధుల సంరక్షణ కేంద్రానికి తరలించారు. ఆమె వివరాలు తెలుసుకొని ఆమెను వారి పిల్లల చెంతకు చేర్చాలని, ఒకవేళ ఆమెకు సంబంధించిన వారు ఎవరూ లేనట్లయితే వృద్ధుల సంరక్షణ కేంద్రంలో తగు జాగ్రత్తలతో సంరక్షించాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు.

## ఘనంగా ఎంహెచ్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 18 (మనం న్యూస్): మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని కరీంనగర్ జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి జిల్లా అధ్యక్షులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం గత రెండున్నర దశాబ్దాలుగా పోరాటం సాగిస్తూ అనేక మంది మాదిగలు అసువులు బాస్తున్నా పాలకుల్లో చలనం రావడం లేదన్నారు. మాదిగల ఓట్లతో అధికారంలోకి వస్తోన్న ప్రభుత్వాలు, కేవలం ఓట్ల వరకే మాదిగ సామాజిక వర్గాన్ని వాడుకుంటున్నాయని, అధికారంలోకి వచ్చిన అనంతరం విస్మరిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొంకటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కల్లేపల్లి విజయ్, నాయకులు బండ శంకర్, కిన్నెర సంజు, కాశిపాక నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పంటల బీమా అందించాలి



ఇల్లందకుంట, మార్చి 18 (మనం న్యూస్): ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా అందించి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు ఎక్కేటి సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఇల్లందకుంట మండలంలో వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చే చివరి దశలో కురిసిన వర్షాలు అన్నదాతకు తీవ్ర ఆవేదనను మిగిల్చాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు బీమా అందిస్తున్న మాదిరిగానే పంట బీమా చేసి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు నష్టపోయే వరి మొక్కజొన్న పంట రైతులకు సీడు ఇచ్చే సీడు కంపెనీ యజమాన్యాలు రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులుగా రాజమౌళి



శంకరపట్నం, మార్చి 18 (మనం న్యూస్): శంకరపట్నం మండలం ఆముదాలపల్లి గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా చింతల రాజమౌళి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, సహకార శాఖ జూనియర్ ఇన్స్‌పెక్టర్ ఎస్.తిరుమల్ రావు తెలిపారు. శనివారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సమావేశాన్ని నిర్వహించి సంఘం ఎన్నికలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా చింతల రాజమౌళి, ఉపాధ్యక్షునిగా చొప్పరి రమేష్, కార్యదర్శిగా తరుణ్, సంఘం పాలకవర్గ సభ్యులుగా చింతల సంపత్, జునుగురి కనకయ్య, బంగారి రవి, బోనగిరి ఆంజనేయులు, హరీష్, సౌ తకారి సంపత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి, పారిశుధ్యంపై శిక్షణా కార్యక్రమం



తిమ్మాపూర్, మార్చి 18 (మనం న్యూస్): పల్లె ప్రగతి, పారిశుధ్య కార్యక్రమంపై శనివారం నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని శనివారం తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలకు శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమాన్ని తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి అధ్యక్షత వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణలో మరుగుదొడ్ల నిరంతర వాడకం, చెత్త చెదారం సక్రమ నిర్వహణ, మురికి నీటి నిర్వహణపై వివరంగా తెలియజేశారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 20వ తేదీన క్షేత్ర పరిశీలనలో భాగంగా మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామాన్ని శిక్షణ తీసుకునేవారు సందర్శించి గ్రామంలో గ్రామ పారి శుధ్య ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను స్వచ్ఛభారత్ జిల్లా కో- ఆర్డినేటర్లు టి. రమేష్, కే. వేణు ప్రసాద్, కే శ్రీధర్ లు మాస్టర్ ట్రైనర్స్‌గా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీవో వీర బుచ్చయ్య, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంపీవో కిరణ్ కుమార్, యూనిసెఫ్ కో-ఆర్డినేటర్ కిషన్ స్వామి, క్లస్టర్ ఫెసిలిటేటర్ చెన్నబోయిన రవీందర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం లు, ఏఈ ఆర్. డబ్ల్యూ.ఎస్, అంగన్వాడి సూపర్వైజర్, ఏఓ, అగ్రికల్చర్, హెల్త్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్లు, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## పశుమిత్రలకు కనీస వేతనం అందించాలి

### సిఐటియు జిల్లా కన్వీనర్ సులోచన




జగిత్యాల ప్రతినిధి, మార్చి 18 (మనం న్యూస్): పశు సంవర్ధక శాఖలో పనిచేస్తున్న పశు మిత్రులకు కనీస వేతనం నిర్ణయించి అమలుచేయాలని సిఐటియు జగిత్యాల జిల్లా కన్వీనర్ ఇందారి సులోచన అన్నారు. శనివారం రాష్ట్ర పశుమిత్రల వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని పశుమిత్రులు జగిత్యాలలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు రమేష్, సులోచన, పశుమిత్ర యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శ్రీరాం పద్మలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సులోచన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ పరిధిలో పనిచేస్తున్న పశుమిత్రలకు ఎలాంటి పారితోషకం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 2500 మంది పశుమిత్రులు గత 8 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని, ఎక్కువ మంది మహిళలు బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే ఉన్నారని వారు తెలిపారు. ఆశ వర్కర్ల మాదిరిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకొని పశుమిత్రలకు వేతనం నిర్ణయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశుమిత్ర యూనియన్ సభ్యులు సరిత, కడారి లావణ్య, వైష్ణవి, మమత, శైలజ, లత, గోపనవేణి సరిత తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డిఇవో



రాజన్న సిరిసిల్ల, మార్చి 18, (మనం న్యూస్): సిరిసిల్లలోని గీతానగర్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొని విద్యార్థులని క్రమం తప్పకుండా పంపించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సౌకర్యాలని వినియోగించుకొని ఉత్తమ ఫలితాలని సాధించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రీ ఫైనల్ ఫలితాలు, ప్రత్యేక తరగతులు, వెనకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ, దత్తత తీసుకున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అవలంబిస్తున్న విధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించి, వివిధ సబ్జెక్టు లలో వారి సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థుల ప్రతిస్పందన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఎక్కువ సంఖ్యలో 10 జిపిఏలు సాధించి జిల్లాకు పేరు తీసుకురావాలని అభిలషించారు. మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దూస రఘుపతి, హెచ్ఎం భాగ్యరేఖ, ఎస్ఎంఎస్ ఛైర్మన్ కోడం శ్రీధర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం



కొమురం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 18 (మనం న్యూస్): ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ చీఫ్ అడ్వైజర్లుగా మీర్ సాబీర్ అలీ హష్మీ, షేక్ షబ్బీర్, సయ్యద్ అన్సార్, అవద్ బిన్ యహీయా, ఎత్తేశం , అడ్వైజర్లుగా ఖాలీద్ బిన్ అవద్, సమీ ఉల్ హక్, ఫైసల్ బిన్ మొహమ్మద్, సయ్యద్ జావిద్ గౌరవ అధ్యక్షులుగా అబ్దుల్ వహీద్ ( షబ్బీర్), అహ్మద్ బిన్ అబ్దుల్లా , సయ్యద్ నిసార్, ఎండి సాజిద్, అధ్యక్షుడిగా ఉబేద్ బిన్ యహీయా ( తారిక్) , ఉపాధ్యక్షులుగా గులాం జావిద్ , ఎండి అహ్మద్ , ఎండి తాజ్, ఎండి ఇమ్రాన్ , షేక్ సలీం ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ రహమాన్, జాయింట్ సెక్రెటరీలుగా ఇమ్రాన్ హష్మీ , షేక్ షాకీర్ , నజీర్ , షేక్ మొహమ్మద్ , రియాజ్ ఖాన్ కోశాధికారిగా మన్సూర్ బిన్ అబ్దుల్ రబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అమ్రాన్ బిన్ సాలె , మున్వర్ , మొహమ్మద్ మోహిన్ ,ఎండి ఖలీల్ కోఆర్డినేటర్లుగా అబ్దుల్లా బిన్ , అబ్దుల్ రఫీక్, ఉమర్ , సలీం బేగ్, ప్రచార కార్యదర్శులుగా సయ్యద్ సోహర్ , ఎండి ఖలీల్ , ఇర్ఫాన్, కార్యవర్గ సభ్యులు ఎండి సల్మాన్ ఖాన్, అఫ్సర్ బిన్ అవాద్, అబ్దుల్ ముబాశీర్, వజీర్, జాకీర్ హుస్సేన్ , ఇర్ఫాన్ , షేక్ కలీం , ఎండి హాశాం, షేక్ నయీమ్, అర్షద్ , షేక్ సలీం , ఫైజు , షేక్ జావీద్ , మునవర్ , సాజిద్ ఖాన్, షేక్ షకీల్, మతీన్ , జమీర్ , సమీ , ఆమీర్ బిన్ అహ్మద్, సర్వర్ , తహెర్ అలీ హష్మీ, అబ్దుల్ ఆతిక్, ఇర్ఫాన్ బిన్ ఇమద్, అబ్దుల్లా , హాజీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం



సిరిసిల్ల టౌన్, మార్చి 18 (మనం న్యూస్): ముస్తాబాద్ మండలం మోహినికుంటలోని బుడగజంగం కాలనీకి చెందిన కనుకయ్య ఇంటి వద్ద అక్రమంగా నిల్వ చేసిన 23 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్సై మారుతి, పరుశురాంతో పాటు సిబ్బంది కలిసి దాడి జరిపి, బియ్యాన్ని తరలించేందుకు సిద్ధంగా ఆటోను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తిరుపతి, శ్రీనివాస్, అక్బర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### పేపర్ లీకులపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని..

# కలెక్టరేట్ ఎదుట బిజెపి శ్రేణుల ఆందోళన

## జిల్లా అధ్యక్షుడితో సహా బిజెపి శ్రేణుల అరెస్ట్

కరీంనగర్, మార్చి 18 (మనం న్యూస్): టి ఎస్ పి ఎస్ సి పేపర్ల లీక్ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కలెక్టరేట్ వద్ద శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డితో సహా బిజెపి శ్రేణులు అందరినీ అరెస్టు చేసి పోలీసు స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేపర్ లీకులపై శాంతియుతంగా ఆందోళన చేపడుతుంటే అక్రమంగా బిజెపి శ్రేణులు అందరినీ అరెస్టుచేయడం అప్రజాస్వామికమన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం నిరంతృత్వ నిరంకుశ కెసిఆర్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ముఖ్యంగాతెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ 8 ఏళ్ల తర్వాత కెసిఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి, పేపర్ లీకులు జరిగిందని సిగ్గు లేకుండాపరీక్షలను రద్దుచేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రభుత్వానికి నిరుద్యోగుల బాధ, అవస్థలు పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటినుండి లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలతో కెసిఆర్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆయన విమర్శించారు. కనీసం 2018 వ సంవత్సర ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ కూడా నిలుపుకోలేని దౌర్భాగ్య స్థితిలో కెసిఆర్ ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు.

ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా టిఎస్పిఎస్సి లో 33 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగుల కోసం రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగాల మీద ఆశతో ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లో వేల రూపాయలు వెచ్చించి, శిక్షణ తీసుకొని రేయింబవళ్లు చదువుకోవడానికి అనేక కష్టనష్టాలు పడిన నిరుద్యోగుల శ్రమ పేపర్ లికు వ్యవహారంతో బూడిదల పోసిన పన్నీరులా మారిందని కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల రద్దుతో లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలు రోడ్డున పడ్డాయని, అయినా కూడా కెసిఆర్ ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం సైలెంట్ గా ఉండడం చూస్తుంటే నిరుద్యోగుల సమస్య పట్ల ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి ఉందో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కుటుంబం కోసం



కెసిఆర్ పాలన గాలికి వదిలేశారని , దీనివల్లే రాష్ట్రంలో అనేక సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి కూతురు కవిత అరెస్టు కాకూడదని రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మంత్రులు , ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ఢిల్లీకి వెళ్లి మకాం వేశారని, టిఎస్పిఎస్సి లీక్ సంఘటనలో లక్షలాదిమందిఉద్యోగ అభ్యర్థుల జీవితాలు రోడ్డున పడితే ప్రభుత్వ పెద్దలకి ఏ ఒక్కరికి పట్టింపు లేకపోవడం దారుణమన్నారు.తెలంగాణ లో ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్న స్పందించని ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రాన్ని వదిలి దేశ రాజకీయాలు అంటూ డ్రామాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని, సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, నష్టపోయిన నిరుద్యోగులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డి.శంకర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ కళ్లెం వాసుదేవ రెడ్డి బత్తుల లక్ష్మీనారాయణ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ఆఫీస్ సెక్రెటరీ మాడుగుల ప్రవీణ్, జిల్లా మీడియా కన్వీనర్ కటకంలోకేష్, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర జానపట్ల స్వామి ఎడమ సత్యనారాయణ రెడ్డి జెల్ల సుధాకర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, బండ రమణారెడ్డి,కొలగాని శ్రీనివాస్, దురిశెట్టి అనూప్, నాగసముద్రం ప్రవీణ్,జాడి బాల్రెడ్డి,బల్బీర్ సింగ్, మాడ గౌతమ్ రెడ్డి, పుప్పాల రఘు, మామిడి చైతన్య, ఆవుదుర్తి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి, పాదం శివరాజ్, కడార్ల రతన్,జీడి మల్లేష్, లక్ష్మణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---

### మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## జడ్పీ వైస్ చైర్మన్ వేణు



ఇల్లంతకుంట, మార్చి 18 (మనం న్యూస్): రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాజన్న సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు అన్నారు. మండలంలోని అనంతారంలో 28 మహిళా సంఘాలకు 2లక్షల 45వేల677 వడ్డీ లేని రుణాలకు సంబంధించి ప్రొసీడింగ్ పత్రాలను శనివారం అందించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోన్నట్లు తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో బ్యాంకుల ద్వారా కోట్లాది రూపాయల రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దదానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్ల నారాయణ, ఎంపిటిసి సభ్యులు తీగల పుష్పలత, మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవిందర్ రెడ్డి, ఇల్లంతకుంట ఎంపిటిసి సభ్యులు ఒగ్గు నర్సయ్య యాదవ్, ఏఎంసి వైస్ చైర్మన్ చందన్, వీఓఏ రాజశ్రీ, వీఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ ఆత్మహత్యకు నిరసనగా కాంగ్రెస్ రాస్తారోకో

గంభీరావుపేట, మార్చి 18 (మనం న్యూస్): నవీన్ ఆత్మహత్యకు నిరసనగా గంభీరావుపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో శనివారం మండలం కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ హమీద్ మాట్లాడుతూ ఆత్మహత్యకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీళ్లు నిధులు నియామకాలు అనే మూడు సిద్ధాంతాల మీద నడిచిన తెలంగాణ ఉద్యమం, కె సిఆర్ పాలనలో నీరుగారిపోయిందన్నారు. నియామకాలు వస్తాయని గంపెడాశతో ఎదురుచూస్తున్న తెలంగాణ నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చివరికి ఆత్మహత్యలకు దారి చూపడం చాలా దారుణమని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన నవీన్ అనే యువకుడు గ్రూప్ వన్ పేపర్ లీకేజీ వల్ల ఉద్యోగ నియామకాల్లో జరుగుతున్న అలసత్వం కారణంగా ఆత్మ బలి దానం చేసుకోవడం విచారకరమన్నారు. గడిచిన ఎనిమిది సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టక పోవడం వలన రాష్ట్రంలో ఇప్పటివరకు చాలామంది యువతి యువకులు ఆత్మబలిదానాలు చేసుకున్నట్లు తెలిపారు. నవీన్ ఆత్మ బలిదానానికి కేటీఆర్ నైతిక బాధ్యతవహించి మృతుని కుటుంబానికి 50 లక్షల



రూపాయల నష్ట పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలు ఇప్పటికైనా పారదర్శకంగా నిర్వహించా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పరుశరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లచ్చయ్య, ఏడపోయిన ప్రభాకర్, ఎల్లారెడ్డి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు సత్యం, భాస్కర్, నరసింహు లు, మైనారిటీ నాయకులు నుస్రతుల్లా, తాహిర్, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

---

# బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



## కెనరా బ్యాంక్ డిఎం రాఘవేంద్ర

కొమురం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 18 (మనం న్యూస్): బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ నిజామాబాద్ రీజినల్ డివిజనల్ మేనేజర్ రాఘవేంద్ర అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన కెనరా బ్యాంక్ బ్రాంచి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంక్ సేవలను మరింత విస్తృత పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ వంశీకృష్ణ, సిబ్బంది హరీష్ తదితరులు పాల్గొన్నారు.